# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

రాగము - సావేరి - చాపుతాళము

సీతారామస్వామి - నేఁ జేసిననేరము లేమీ?
ఖ్యాతిగ నీ పద-కంజయుగమునే
ప్రీతిగఁదలఁపక భేద మెంచితిన?

రంగుగ నా పదివేళ్లకు రత్నపు
 టుంగరములు నిన్నడిగితినా?
సంగతి బంగరు శాలువ పాగా
 లంగీల్ నడికట్లడిగితినా?
చెంగటిభూసురపుంగవు లెన్నఁగ
 చెవులకు చౌకట్లడిగితివా?
ముంగరగొలుసులు ముత్యసుసరములు
 అంగనలకు నిన్నడిగితినా?॥ ॥సీతా॥

ప్రేమతో నవరత్నంబులు దాఁపిన
 హేమకిరీటంబడిగితినా?
కోమలమగు నీ మెడలో పుష్పపు
 దామము లిమ్మని యడిగితనా?
మోమోటం బిడకుండఁగ నీదగు
 మురుగులు గొలుసుల నడిగితినా?
కమలేక్షణ మిము సేవించుటకై
 ఘనముగ రమ్మని పిలిచితిఁ గాని॥ ॥సీతా॥

తరచుగ నీ పదముల నమలిన సరి
 గజ్జెల నినునే నడిగితినా
కరుణారస ముప్పొంగగ గజతుర
 గము లిమ్మని నే నడిగితినా?
పరమాత్మక నీ బంగరు సేలువ
 పైఁ గప్పఁగ నే నడిగితినా?

స్మరసుందర సురవర సంరక్షణ
    ధన మిమ్మని నిన్నడిగితినా?॥ ॥సీతా॥

ప్రశస్తభద్రాదీశుఁడ వని నిను
    ప్రభుత్వ మిమ్మని యడిగితినా?
దశరథసుత నీ చేత ధరించిన
    దానకంకణం బడిగితినా?
విశదముగా నీ మేలిమి మొలనూల్
    వేడుకతో నిన్నడిగితనా
ఏమను భూమిని కుంచెడు నేలకు
    నెక్కువగా ని న్నడిగితినా॥ ॥సీతా॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/